సాక్ష్యం
తెలుగు దిన పత్రిక




కరీంనగర్ జిల్లా - సోమవారం 13-7-2026 -జూలై -పేజీ 2

ఇది కదా ఆటంటే..
ఇంగ్లాండ్ను వణికిస్తున్న టీమిండియా!


2

సంపుటి : 2 | కరీంనగర్ జిల్లా | హైదరాబాద్ | ఎడిటర్: బిక్షం రెడ్డి | పేజీలు : 2 | వెల రూ. 5

## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కేంద్రీయ విద్యాలయం నాణ్యమైన విద్యకు చిరునామా

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్



జగిత్యాల, జూలై 12 (సాక్ష్యం): జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా కలిసి భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భూమి గతంలో రైతులకు చెందినదని భూమి కేటాయింపులో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతర కృషితో రాష్ట్ర

2వ పేజీలో

## బదిలీ ఉద్యోగులకు ఈవో రమాదేవి ఆత్మీయ వీడ్కోలు

- శేషవస్త్రం, లడ్డు ప్రసాదంతో సత్కారం

- అంకిత సేవలను కొనియాడిన ఈవో


2

# బడి కోసం చెట్ల బలి..!

- స్కూల్ కోసం పచ్చని హత్య..!
- కనిపించాలనే చెట్ల నరికివేత!
- చెట్లకు ఉరి.. అధికారుల మౌనం!
- అధికార పార్టీ నేతకు గ్రీన్ సిగ్నల్?
- చెట్లు నరికినా చర్యలేవీ?
- పచ్చని చెట్లపై కత్తి..!
- చెట్లను నరికి.. చట్టాన్ని మరిచారా?
- బడి కోసం హరితహారం బలి!
- చెట్ల నరికివేతపై అధికారుల చోద్యం!
- పచ్చదనానికి పొలిటికల్ కత్తి!
- రోడ్డుపక్క చెట్లకు రక్షణ లేదా?



**సాక్ష్యం,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో:**
తమ స్కూల్ బిల్డింగ్ కనిపించకుండా అడ్డంగా ఉన్నాయని, రహదారి పక్కన ఉన్న చెట్లను ఓ ఫర్లాంగ్ మేర కొట్టేశారు.హరితహారంలో ఐదేళ్ల క్రితం నాటిన మొక్కలు ఏపుగా పెరిగి చెట్లయ్యాయి.ఈ చెట్లను ఇప్పుడు నరికేసారు.చెట్లను నరికేసినవారిపపై చర్యలు తీసుకోవాల్సిన మునిసిపల్ కమిషనర్ చేతులు ముడుచుకు కూర్చున్నారు.కనీసం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేయలేదు.

నిజానికి ఈ స్కూల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విస్తరించి ఉన్న విద్యాసంస్థల అధినేతకు చెందింది.ఇతను అధికార పార్టీకి చెందిన నేత కూడా.వేములవాడ మునిసిపల్ పరిధిలో,ఒక అతి పెద్ద బహుళ అంతస్తుల భవనంలో, ఇటీవలే ఈ స్కూల్ నునెలకొల్పారు.వేములవాడ-కామరెడ్డి రహదారి పక్కన, అయ్యప్ప

2వ పేజీలో

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు,సవరణల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్


2

## అలుగునూరులో 133,134 పోలింగ్ బూత్ లలో ముమ్మరంగా ఓటర్ల నమోదు

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,**

**శక్తి కేంద్ర ఇన్చార్జి బొంతల కళ్యాణ్ చంద్ర**



సాక్ష్యం,కరీంనగర్: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని పోలింగ్ బూత్ 133, 134లలో ఓటర్ల నమోదు( ఎస్ ఐ ఆర్) ప్రక్రియ శరవేగంగా, పకడ్బందీగా కొనసాగుతుంది. ఆదివారం రోజున ఈ నమోదు ప్రక్రియను బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సదరు పోలింగ్ బూత్ల (శక్తి కేంద్రం) ఇన్చార్జి బొంతల కళ్యాణ్ చంద్ర స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ పోలింగ్ బూత్ 133 లో71 శాతం, 134 లో 79 శాతం నమోదు ప్రక్రియ విజయవంతంగా

2వ పేజీలో

## 42 ఏళ్ల తర్వాత ఎలగందుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

రేకుర్తిలో ఎస్ఎస్సీ 1984 బ్యాచ్ అపూర్వ సమ్మేళనం



సాక్ష్యం,కరీంనగర్ : కరీంనగర్ జిల్లా ఎలగందుల గ్రామానికి చెందిన 1983-84 విద్యా సంవత్సరపు పదో తరగతి (ఎస్ఎస్సీ) బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం రేకుర్తిలోని ల్యాంప్స్ ఫామ్ హౌస్ లో ఘనంగా జరిగింది. పాఠశాల విడిచి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ కలయికలో మిత్రులంతా ఒకే వేదికపై చేరి బాల్యస్మృతులను నెమరువేసుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన మధుర సంఘటనలు, స్నేహితులతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, గతంలో 2010లో తొలి సమ్మేళనం నిర్వహించి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినట్లు గుర్తుచేశారు. అప్పట్లో పాఠశాల గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను అందజేసి, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించామన్నారు. మళ్లీ 16 ఏళ్ల అనంతరం రెండోసారి కలుసుకోవడం పాత స్నేహాలను మరింత బలపరిచిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి కలయికలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ఇకపై ప్రతి ఏటా ఇలాంటి సమావేశాలు నిర్వహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించినట్లు తెలిపారు. పాల్గొన్నవారు:

ఈ కార్యక్రమంలో తమకు విద్యాబోధ చేసిన ఆర్. వెంకటయ్య టీచర్, కొండలరావు టీచర్, నారాయణరెడ్డి టీచర్ సేవలను పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా స్మరించుకున్నారు. గురువుల ఆశీస్సులతో తమ జీవితాల్లో సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్రక్రమంలో బోనాల కిషన్ ఏఎస్పి, మామిడి రమేష్ ఎన్టిపిఏ, కోటేశ్వర్ లేబర్ ఆఫీసర్, జి శ్రీనివాస్, డి ఏ ఓ, రాచమల్ల సుగుణాకర్, ఆంజనేయులు, ఉమ్మర అలీ, స్వామి, ఉమాదేవి, వనజ, శాంతా, పద్మావతి లు పాల్గొన్నారు

# కొలువుల కొట్లాటకై వేలాదిగా తరలిరండి

### జులై 15న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

సాక్ష్యం,కరీంనగర్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 15న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఆదివారం రోజున సిపిఎం జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రాభవన్లో మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విభాగాల్లో లక్షల్లో కొలువులు ఖాళీగా ఉన్నాయని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీతో 2014లో మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నప్పటికీ హామీని నెరవేర్చలేదన్నారు. ఉద్యోగాల కోసం ప్రశ్నించే యువతకు సమాధానం చెప్పాల్సిన పాలకులు పకోడీలు బజ్జీలు వేయడం కూడా ఉద్యోగాలే అంటూ వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహితమైన వైఖరి అన్నారు. పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం కేంద్ర మంత్రిత్వ శాఖలో దాదాపు 10 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అలాగే సెంట్రల్ యూనివర్సిటీలు, ఐఐటీలు, ఐఐఎం, లతోపాటు ట్రిబుల్ ఐటీలు, నీట్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఇతర ఉన్నత విద్యా సంస్థలు కేంద్ర ప్రభుత్వ విద్యాలయాల్లో దాదాపు 37వేల ఉద్యోగాలు భర్తీకి నోచుకోలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ సెక్టార్కు అప్పగిస్తూ ఉద్యోగాలను కుదించేస్తుందన్నారు కాంగ్రెస్ మేనిఫెస్టోలో యువతకు ఉద్యోగ, ఉపాధి



అవకాశాలపై యూత్ డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. స్వయంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ హైదరాబాదులో నిరుద్యోగులతో మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే నిరుద్యోగుల బతుకులు మారుతాయి అని భరోసా ఇచ్చారన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు గడుస్తున్న కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందన్నారు. ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు చేయకుండా నోటిఫికేషన్లు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. 20వేల కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 7000 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారని, నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ,హాస్టల్లో మగ్గుతూ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వమ్ము చేస్తుందన్నారు. నోటిఫికేషన్ రాక భవిష్యత్తుకు భరోసా లేక ఈ ప్రభుత్వంలో కూడా నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది అన్ని ప్రభుత్వ శాఖల్లో సుమారు 9000 మంది పదవీ విరమణ పొందుతున్నారని,ఈ విధంగా రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువకులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. స్వయం ఉపాధి రుణాలకు నిధు లు మంజూరు చేయకుండా దరఖాస్తులు స్వీకరించి రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. ఏడాదికి

2వ పేజీలో




ప్రముఖ గాయని ఎస్.జానకి మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. జానకి కుటుంబసభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 'ఓం శాంతి' అంటూ నివాళులర్పించారు.

# సాగునీటిపై ప్రభుత్వం విఫలం


**– బీఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు**



సాక్ష్యం,: వేములవాడ: కాంగ్రెస్ ప్రభుత్వం అవగాహన లోపంతో రైతులను మోసం చేస్తోందని, సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు. హనుమాజీపేటలో ఆదివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సాగునీరు అందించాలని అడుగుతున్న బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి హోదాకు తగినవి కావని విమర్శించారు. రైతులపై కక్ష సాధింపు ధోరణిని వీడి, కన్నేపల్లి పంప్హౌస్ నుంచి వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సాగునీటిపై ప్రభుత్వం విఫలం

**– బీఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు**



సాక్ష్యం : వేములవాడ: కాంగ్రెస్ ప్రభుత్వం అవగాహన లోపంతో రైతులను మోసం చేస్తోందని, సాగునీరు అంది ంచడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు. హనుమాజీపేటలో ఆదివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సాగునీరు అందించాలని అడుగుతున్న బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి హోదాకు తగినవి కావని విమర్శించారు. రైతులపై కక్ష సాధింపు ధోరణిని వీడి, కన్నేపల్లి పంప్హౌస్ నుంచి వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వివాహ వేడుకకు హాజరైన చల్మెడ



సాక్ష్యం, వేములవాడ: వేములవాడ మండలం మర్రిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కటకం మల్లేశం మనవడి (దోతీ ఫంక్షన్) వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావుతో కలిసి హాజరయ్యారు. వారి వెంట సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, రాఘవరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ రామ తీర్థపు మాధవిరాజు, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గోసుకుల రవి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గూడూరు మధు, సందీప్, ప్రేమ్ చారి, కనుకయ్య, రూరల్ మండల నాయకులు ప్రణీత్, పసుల అంజి, గోపు మధు, దేవరాజు, తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

సాక్ష్యం, జూలై 12 : వేములవాడ: వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన గోలి విష్ణు కిరణ్రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ గోలి విష్ణు కిరణ్రెడ్డి మృతి బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు మంద శ్రీనివాస్, మంద వేణు, కాసరపు రాజు, మంద హన్మండ్లు, మంద లచ్చయ్య, ఏమిరెడ్డి కనకరెడ్డి, ఎడ్ల కిషన్, విలాసాగరం రాము, ఎస్కే హమీద్, రవికంటి సాయి, గుడి రత్నాకర్రెడ్డి, గుడిసె సుదర్శన్, మండల నాయకులు పసుల అంజి, అనిల్, రమేష్ పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిందన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి కూడ మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అరవిందున్ని కోరారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ 1983 లో కేవలం 20 కేంద్రీయ విద్యాలయాలతో ప్రారంభమైన వ్యవస్థ ప్రస్తుతం దేశ విదేశాలలో 1,289 కేంద్రీయ విద్యాలయాలకు విస్తరించిందన్నారు. ప్రస్తుతం 13,51,446 మంది విద్యార్థులు చదువుకుంటుండగా 42,661 మంది బోధనా ఐదు వేల మంది బోధనేతర సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. తెలంగాణకు మొత్తం 39 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా ప్రస్తుతం 37 పాఠశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు. రష్యా నేపాల్ ఇరాన్ వంటి దేశాల్లో కూడా కేంద్రీయ విద్యాలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ జర్నలిస్టు అర్నబ్ గోస్వామి సినీనటి ఐశ్వర్య రాయ్ తదితర ప్రముఖులు కేంద్రీయ విద్యాలయాల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు. జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంచి స్థలంలో కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాలు కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్రీయ విద్యాలయానికి మరో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం జిల్లాకు గర్వకారణమన్నారు. కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ అరవిందుకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో సైనిక్ స్కూల్ను కూడ మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని స్కిల్ యూనివర్సిటీ స్పోరట్స్ యూని వర్సిటీ వంటి విద్యా సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతో జాతీయ రహదారి సమీపంలోని అత్యంత విలువైన ఐదు ఎకరాల భూమిని కేటాయించిన రాష్ట్రం కేంద్ర విద్యాలయం జిల్లాకు శాశ్వత ఆస్తిగా నిలుస్తుందన్నారు. శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోనే కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా ఈ విద్యా సంస్థను తీసుకురావడానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. జగిత్యాల పరిసర ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కేంద్రీయ విద్యాలయం తదితర విద్యాసంస్థలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు కానున్నాయని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతు జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎంపీ అరవింద్ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి చలగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ ఉద్యోగులకు ఈవో రమాదేవి ఆత్మీయ వీడ్కోలు



వేములవాడ,జూలై 12 (సాక్ష్యం): వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో బదిలీపై వెళ్తున్న 14 మంది ఉద్యోగులకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి ఆదివారం ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి రెండేళ్ల క్రితం వేములవాడకు వచ్చిన ఉద్యోగులను అధికారికంగా రిలీవ్ చేశారు.శ్రీ భీమేశ్వర సదన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఈవో రమాదేవి ఉద్యోగులకు స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందజేసి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేవస్థానంలో గత రెండేళ్లుగా ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి భక్తులకు మెరుగైన సేవలు అందించారని ప్రశంసించారు. శ్రీ రాజరాజేశ్వరస్వామి, శ్రీ భీమేశ్వరస్వామివారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఉద్యోగులతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకున్న ఈవో భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో ఆనందంతో పాటు వీడ్కోలు బాధ కూడా కనిపించింది. బదిలీ ఉద్యోగులు కూడా దేవస్థానంలో గడిపిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో నవీన్కుమార్, ఈఈ రాజేష్, ఆలయ అర్చకులు, వేదపండితులు, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఉద్యోగులు క్రమశిక్షణ, సేవాభావంతో పనిచేసి దేవస్థానం అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని అధికారులు అభినందించారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు,సవరణల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు



సాక్ష్యం,కరీంనగర్: కరీంనగర్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు మరియు సవరణల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాలను (హెల్ప్ డెస్క్లను) ఏర్పాటు చేశామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. నగరంలో నేడు కిసాన్ నగర్ తో పాటు చింతకుంటలో బి.అర్.ఎస్ ఏర్పాటు చేసిన ఎస్.ఐ.ఆర్ (ప్రత్యేక ఓటర్ సవరణ) సహాయ కేంద్రాలను మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ లతో కలిసి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయడమే వీటి ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం మరియు బి.ఎల్.ఓ ల సమన్వయ లోపం వల్ల నగరంలో ఇప్పటివరకు కేవలం 14 శాతం మాత్రమే ఓటరు సవరణ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. జూలై 24 లోపు మిగిలిన ప్రక్రియను ముగించాల్సి ఉందని... ఆన్లైన్ సర్వర్లు సరిగ్గా పనిచేయక పోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ స్వయంగా రంగంలోకి దిగి, 10 కేంద్రాల ద్వారా ప్రజల కు ఆఫ్లైన్లో దరఖాస్తులను పూర్తి చేసేందుకు ఉచిత సేవలు అందిస్తోందని... ప్రజలందరూ ఈ అవకా శాన్ని ఉపయోగించుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలి అని పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో..కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ కుమార్, మాజీ కొత్తపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్ర రాజు,మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కార్పొరేటర్లు ఎడ్ల సరిత అశోక్, కంసాల శ్రీనివాస్, మేచినేని అశోక్ రావు, ఐలెందేర్ యాదవ్, సుంకిశాల సంపత్ రావు నాయకులు నేతి రవివర్మ, మిడి దొడ్డి నవీన్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, కమల్ గౌడ్. ఆయా డివిజన్ల కు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలుగునూరులో 133,134 పోలింగ్ బూత్ లలో ముమ్మరంగా ఓటర్ల నమోదు

మొదటిపేజీ తరువాయి

పూర్తయిందన్నారు. బిఎల్ఓ అధికారులు గౌరీ , లత లు మ్యాపింగ్ , ఓటర్ నమోదు వివరాలను విజయవంతంగా పూర్తి చేయడానికి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో బిఎల్ఓలు చూపుతున్న చొరవను, ఎన్నికల అధికారుల సమన్వయాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే, ఈ ప్రక్రియకు సహకరిస్తున్న స్థానిక ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా బాధ్యతాయుతంగా ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. బూత్ లెవల్ అధికారులతో పాటు పౌర సమాజం కూడా ఇందులో భాగస్వాములు కావాలి' అని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఓటు హక్కు నమోదు చేసుకోని వారు ఎవరైనా ఉంటే, వెంటనే సంబంధిత బిఎల్ఓలను సంప్రదించి, దరఖాస్తు ఫారాలను అందజేయాలని ఆయన సూచించారు.

### జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ గా బత్తుల నరేష్ నియామకం



మెట్పల్లి, జులై 12 ( సాక్ష్యం) మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సామాజిక కార్యకర్త, దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల నరేష్కు పార్టీలో కీలక బాధ్యతలు దక్కాయి. ఆయనను జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ గా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేడు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బత్తుల నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా స్పోక్స్ పర్సన్ గా అవకాశం కల్పించిన వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నరేష్ నియామకం పట్ల 3వ వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# భక్తుల సౌకర్యాలపై ఈవో ప్రత్యేక దృష్టి

**– భీమేశ్వర ఆలయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన –**

**అక్రమ వసూళ్లపై అప్రమత్తం**

**– నాణ్యతతో సేవలందించాలని ఆదేశం**



సాక్ష్యం, : వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నేపథ్యంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విభాగాలను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ముందుగా ఆలయ ప్రాంగణంలోని టెంకాయలు కొట్టే ప్రాంతాన్ని పరిశీలించిన ఈవో, అక్కడ భక్తుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారా అనే అంశంపై ఆరా తీశారు. అనంతరం ఆలయ మైక్ ద్వారా ప్రత్యేక ప్రకటన చేయిస్తూ టెంకాయలు కొట్టేందుకు లేదా ఇతర సేవల పేరుతో ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే వెంటనే విధుల్లో ఉన్న అధికారులకు లేదా దేవస్థానం కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని భక్తులకు సూచించారు.కోడె మొక్కులు చెల్లించే భక్తులకు టెండర్దారులు విక్రయిస్తున్న పచ్చిగడ్డి, అరటిపండ్ల నాణ్యతను కూడా స్వయంగా పరిశీలించారు. భక్తులకు నాణ్యమైన వస్తువులే అందేలా చూడాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సంబంధిత టెండర్దారులను ఆదేశించారు.దీపారాధన ప్రాంతాన్ని సందర్శించిన ఈవో, భక్తులు వెలిగించే దీపాల కోసం సహజ నెయ్యినే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ లేదా రసాయన పదార్థాలు కలిగిన వస్తువుల వినియోగాన్ని నిరోధించాలని సిబ్బందికి స్పష్టం చేశారు.ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం క్యూలైన్ల నిర్వహణ, సేవా టికెట్ల జారీ విధానం, మొక్కుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తులను స్వయంగా అడిగి తెలుసుకుని, అవసరమైన చోట సేవలను మరింత మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు.భక్తులకు పారదర్శకంగా, సౌకర్యవంతంగా సేవలు అందించడమే దేవస్థానం ప్రధాన లక్ష్యమని, ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఈవో ఎల్ రమాదేవి పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ పరిశీలకులు వంశీ మోహన్తో పాటు ఇతర ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొలువుల కొట్లాటకై వేలాదిగా తరలిరండి

మొదటిపేజీ తరువాయి




రెండు కోట్ల ఉద్యోగాల హామీని కేంద్ర బీజేపీ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ, జెఎల్, డిఎల్, గ్రూప్ 1 2 3 4 తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు నెలకు 5000 నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఎలాంటి వివాదాలు కోర్టు కేసులు లేకుండా వివాదాస్పదమైన జీవోలను తొలగించి పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులు అన్నిటిని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జూలై 15న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాలో యువకులు, నిరుద్యోగులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, జి రాజేశం, నాయకులు రాయి కంటి శ్రీనివాస్, పుల్లెల మల్లయ్య, మాతంగి శంకర్, చల్ల లక్ష్మణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు?

# మెట్పల్లిలో ఘోరం మహిళ దారుణ హత్య

**శాంతినగర్లో కలకలం.. మెడపై పదునైన ఆయుధంతో నరికివేత**

మెట్ పల్లి , జూలై 12 (సాక్ష్యం): జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో ఆదివారం ఒక దారుణమైన ఉదంతం చోటుచేసుకుంది. ఓ మహిళను గుర్తు తెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శాంతిభద్రతలకు మారుపేరైన పట్టణంలో పట్టపగలే ఈ ఘోరం జరగడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెట్ పల్లి పట్టణంలోని శాంతినగర్ కాలనీ లో నివాసం ఉంటున్న కర్రె సుజాత (34) అనే మహిళ ఆదివారం గుర్తు తెలియని వ్యక్తుల దాడికి బలయ్యారు. రక్తపు మడుగులో పడి ఉన్న సుజాతను గమనించిన స్థానికులు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. హత్య సమాచారం అందుకున్న వెంటనే మెట్ పల్లి సీఐ సురేష్ బాబు, ఎస్సై కిరణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, క్లూస్ టీమ్ సహాయంతో అక్కడ లభించిన ఆధారాలను సేకరించారు. ఈ దారుణానికి ఒడిగట్టింది ఎవరు? హత్య వెనుక ఉన్న కారణాలు ఏంటి? పాత కక్షలా లేక మరేదైనా వివాదాలా?అనే కోణంలో పోలీసులు విచారణను చేపట్టారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితు లను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగ ంలోకి దించారు. పూర్తి వివరాలు విచారణ అన ంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# బడి కోసం చెట్ల బలి..!

మొదటిపేజీ తరువాయి



గుడి వెనుక ఈ స్కూల్ బిల్డింగ్ ఉంది.తమ స్కూల్ బిల్డింగ్ కనిపించకుండా ప్రధాన రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లు అడ్డంగా ఉండటం ...ఈ అధికార పార్టీ నేతకు సుతారమూ నచ్చలేదు.అంతే! చెట్లను నరికేసారు.అసలే... అధికార పార్టీనేత.అతనేం చేసినా...చెల్లుబాటవ్వాల్సిందే! అందుకే, చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మిన్నకుండి పోయింది. పచ్చని చెట్లను నరకడమంటే...దేశ ద్రోహం కన్నా మించిన మానవ ద్రోహం.ఈ ద్రోహానికి పాల్పడ్డ వాళ్ళపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి.క్రిమినల్ కేసులు పెట్టాలి.ఈ దిశగా రాజన్న జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

# ఇది కదా ఆటంటే.. ఇంగ్లాండ్ను వణికిస్తున్న టీమిండియా!




మెన్స్ టీ20 నిరాశ మధ్య, భారత మహిళల క్రికెట్ జట్టు లార్డ్స్లో ఇంగ్లాండ్పై చారిత్రక టెస్ట్ విజయం సాధించే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. భారీ లక్ష్యాన్ని నిర్దేశించి, బౌలింగ్లో ఆధిపత్యం ప్రదర్శించి హర్మన్ సేన పట్టు సాధించింది. క్రాంతి గౌడ్ 5 వికెట్లు, యస్తికా భాటియా అరంగేట్ర సెంచరీతో అద్భుత ప్రదర్శన చేశారు.ఇది కదా ఆటంటే.. ఇంగ్లాండ్ను వణికిస్తున్న టీమిండియా! చరిత్రకు అతి చేరువలో..తాజాగా ముగిసిన మెన్స్ టీ20 సిరీస్లో టీమిండియా చెత్త ప్రదర్శనతో తీవ్ర నిరాశపరిచిన విషయం తెలిసిందే. అయితే అదే గడ్డపై మన అమ్మాయిలు మాత్రం అదరగొడుతున్నారు. క్రికెట్ మక్కా లార్డ్స్లో జరుతున్న ఏకైక టెస్టులో చారిత్రత్మక విజయం దిశగా హర్మన్ సేన దూసుకెళ్లోంది. నాలుగు రోజుల ఈ టెస్టు మ్యాచ్లో మూడో రోజే టీమిండియా మ్యాచ్పై గట్టి పట్టు సాధించింది. రెండో ఇన్నింగ్స్లో 7 వికెట్ల నష్టానికి 341 పరుగుల భారీ స్కోర్ చేసిన భారత్ ఇన్నింగ్స్ను డిక్లేర్ చేసి.. ఇంగ్లాండ్ ముందు 457 పరుగుల కొండంత లక్ష్యం ఉంచింది.ఇక రెండో ఇన్నింగ్స్కు దిగిన ఇంగ్లాండ్కు భారత బౌలర్లు చుక్కలు చూపిస్తున్నారు. కేవలం 59 పరుగులకే సగం జట్టును పెవిలియన్ చేర్చారు. మరో 5 వికెట్లు తీస్తే చాలు.. టీమి ండియా కొత్త చరిత్ర లిఖిస్తుంది. లార్డ్స్ వేదికగా తొలి టెస్ట్ విజయం సాధిస్తుంది. ఇటీవలె టీ20 వరల్ కప్ 2026లో సెమీ ఫైనల్ చేరకుండానే నిష్క్రమించిన హర్మన్ సేన ఈ విజయంతో దాన్ని మార్చిపోవచ్చు. పైగా ఇటీవలె ఇండియన్ మెన్స్ టీమ్ను ఇంగ్లాండ్ మెన్స్ టీమ్ 0-4తో చిత్తు చిత్తుగా ఓడించి అవమానించారు. ఆ అవమానికి అమ్మాయిలు ఇంగ్లాండ్పై ప్రతీకారం తీర్చుకునే అవకాశం కూడా ఉంది. అబ్బాయిలు విఫలమైనా కూడా అమ్మాయిలు అదరగొడుతుండటంతో భారత క్రికెట్ అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. చరిత్ర సృష్టించిన క్రాంతి గౌడ్, యస్తికా భాటియాకాగా, ఈ మ్యాచ్లో టీమిండియా యువ క్రికెటర్లు క్రాంతి గౌడ్, యస్తికా భాటియా అద్భుత ప్రదర్శనతో అదరగొట్టారు. ముందుగా ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో క్రాంతి తొలి టెస్టు ఆడుతూ తను ఈ చరిత్ర సృష్టించింది. అలాగే యస్తికా భాటియా రెండో ఇన్నింగ్స్లో అద్భుతమైన సెంచరీతో రాణించింది. తనకు తొలి టెస్టు సెంచరీ కాగా, క్రికెట్ మక్కా లార్డ్స్లో తొలి టెస్ట్ సెంచరీ చేసిన మహిళా క్రికెటర్గా కూడా యస్తికా చరిత్ర లిఖించింది.

టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మైసూర్లో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జానకి మ్మ తుదిశ్వాస విడిచారు. ఎస్. జానకి ఒక చిన్న పాపలా ఆమె పాడగలదు. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. టాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర విషాదం చోటు చేసుకుంది. లెజండరీ సింగర్ ఎస్ జానకి కన్నుమూశారు. కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె మైసూర్లో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జానకి మ్మ తుదిశ్వాస విడిచారు. ఎస్. జానకి ఒక చిన్న పాపలా ఆమె పాడగలదు. ఎలాంటి సందర్భాన్నైనా తన గళంలో పలికించగలదు. జానకి తన 60 సంవత్సరాల పైన సినీ జీవితంలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో దాదాపు 50,000 పైగా పాటలు పాడారు. వీటిలో మలయాళం, కన్నడ భాషలలో పాడినవే ఎక్కువ. ఈమె ఉత్తమ గాయనిగా జాతీయ పురస్కారం 4 సార్లు, వివిధ రాష్ట్రాల నుంచి 31 సార్లు పొందారు. తెలుగు చలనచిత్ర సంగీత చరిత్రలో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు ఎస్ జానకి. ముఖ్యంగా దక్షిణ భారత సినీ పరిశ్రమలో తన అద్భుతమైన స్వరంతో కొన్ని దశాబ్దాల పాటు శ్రోతలను ఓలలాడించిన మహోన్నత గాయని ఆమె. సినీ అభిమానులు, సంగీత ప్రియులు ఆమెను గౌరవంగా 'జానకమ్మ' అని పిలుచుకుంటారు. జానకమ్మ 1938 ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పల్లపట్ల గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో ఉద్యోగ రీత్యా కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవారు. చిన్నతనం నుంచే సంగీతంపై ఉన్న ఆసక్తితో నాదస్వరం విద్వాంసుడు పైడిస్వామి వద్ద సంగీతంలో ప్రాథమిక శిక్షణ పొందారు. మూడవ ఏట నుంచి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలయట్టు' ద్వారా ఆమె గాయనిగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈ చిత్రానికి టి.చలపతిరావు సంగీతం అందించారు. అదే ఏడాది 'ఎమ్మెల్యే' సినిమాలోని నీ నవ్వే నీ జగాన అనే పాటతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత ఆమె వెనక్కి తిరిగి చూసుకోలేదు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు హిందీ, ఒడియా వంటి దాదాపు 17 భాషల్లో 50,000 పైగా పాటలు పాడి భారతీయ సంగీత రికార్డుల్లో నిలిచారు. చిన్న పిల్లల గొంతుతో పాడాలన్నా, పండితులను మెప్పించే శాస్త్రీయ సంగీతమైనా, పల్లె పదాల జానపదాలైనా జానకమ్మకు వెన్నతో పెట్టిన విద్య. 'స్వాతి ముత్యం' సినిమాలో చిన్నారి పొన్నారి కిట్టయ్య పాటలో ఆమె పలికించిన పసితనం ఎప్పటికీ మరువలేనిది. పాటలో భావాన్ని, ఎమోషన్ను పలకించడంలో ఆమె శైలి ప్రత్యేకం. గానగంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంతో కలిసి ఆమె పాడిన వేలాది యుగళ గీతాలు (ద్వంద్వ) టాలీవుడ్లో ఒక సువర్ణ అధ్యాయం. ఉత్తమ గాయనిగా 4 జాతీయ అవార్డులు అందుకున్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బోలెడన్ని నంది అవార్డులు ,ఇతర రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకున్నారు. మైసూరు విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ వచ్చింది. 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' అవార్డును, దక్షిణ భారత కళాకారులకు దక్కాల్సిన గుర్తింపు ఆలస్యంగా దక్కిందనే కారణంతో ఆమె నమ్రతతో తిరస్కరించడం ఆమె వ్యక్తిత్వానికి నిదర్శనం అనే చెప్పాలి.తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన మధురమైన గాత్రంతో చిరస్మరణీ యమైన పాటలు ఆలపించి.. కోట్లాది మంది హృదయాలు గెలుచుకున్న లెజెండరీ సింగర్ ఎస్.జానకి. దశాబ్దాలుగా సినీరంగంలో వేలాది పాటలు పాడి మెప్పించారు. ఆమె పాడిన ఎన్నో పాటలు ఇప్పటికీ శ్రోత మనసులలో నిలిచిపోయాయి.

## ఒకే పాట.. నాలుగు గొంతులు.. గానకోకిల జానకమ్మ అద్భుతం.. ఈ పాట విన్నారా..?

జానకమ్మ.. ఈ పేరు చెప్పగానే మధురమైన గాత్రం.. అలాగే అల్లరి చేస్తూ పాటలు పాడే చిన్నపిల్ల వాయిస్ గుర్తొస్తుంది. తన గాత్రంతో వేలాది పాటలు పాడి సినీ సంగీత ప్రపంచంలో కోట్లాది మంది అభిమానుల హృదయాలు గెలుచుకున్నారు. భారతీయ సంగీత ప్రపంచంలో గానకోకిల జానకమ్మ స్థానం అద్వితీయం. కేవలం పాట పాడటమే కాదు, ఆ పాటలోని పాత్రలకు అనుగుణంగా తన స్వరాన్ని మార్చడం జానకమ్మకు వెన్నతో పెట్టిన విద్య.ఈ ప్రత్యేకమైన వీడియో ఎస్ జానకి చిన్న పాప ఒక పురుషుడు (ఛిజ్ఞా), ఒక సాధారణ స్త్రీ (ఊఛిర్ఘుజ్ఞా), ఒక వృద్ధురాలి  గొంతులతో పాటను ఎంతో అందంగా అలరించారు. సాధారణంగా ఒకే పాటను వేర్వేరు గాయనీ గాయకులతో పాడించడం చూస్తుంటాం. కానీ, ఈ పాటలో మాత్రం ఆయా పాత్రల హావభావాలను, వయసు తారతమ్యాలను కేవలం తన స్వర వైవిధ్యంతోనే జానకమ్మ పలికించడం విశేషం. పాట ప్రారంభంలో ఒక పసిపాప అమాయకత్వంతో కూడిన గొంతుతో, ఆ తర్వాత ఒక పురుషుడి గంభీర స్వరంతో, అనంతరం ఒక స్త్రీ సహజమైన గొంతుతో ,చివరగా ఒక ముసలమ్మ గొంతులో ఉండే వణుకును, భక్తిని ఎంతో అద్భుతంగా మార్చి పాడారు. మైక్రోఫోన్ ముందు నిలబడి ఎలాంటి తడబాటు లేకుండా ఒక గొంతు నుంచి మరో గొంతులోకి ఆమె మారిన విధానం చూస్తే జానకమ్మను ఎందుకు లెజెండరీ సింగర్ అంటారో మనకు అర్థమవుతుంది.సినిమాల్లో చిన్నపిల్లల పాత్రలకు, క్లాసికల్ సాంగ్స్కు వాయిస్ మార్చడం మనకు తెలిసిందే. అయితే ఈ భక్తి గీతంలో ఆమె ప్రదర్శించిన 'ఫోర్ వాయిస్' మేజిక్ నిజంగా ఒక అరుదైన ప్రయోగమనే చెప్పాలి. ఈ అద్భుతమైన వీడియో జానకమ్మలోని అసాధారణ ప్రతిభకు , ఆమె స్వర పరిణితికి మరొక్కసారి మచ్చుతునకగా నిలిచింది.

## పుట్టింది రేపల్లే పల్లపట్లలో.. పెరిగింది కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో.. జానకమ్మ ప్రస్థానం ఇదే..

భారతీయ సినీ సంగీత ప్రపంచంలో తన మధుర గానంతో దశాబ్దాల పాటు అలరించిన లెజెండరీ సింగర్ ఎస్. జానకి. దాదాపు ఆరు దశాబ్దాల సినీ ప్రయాణంలో 50 వేలకు పైగా పాటలు పాడారు. ఎన్నో అద్భుతమైన పాటలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించున్నారు.

సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. లెజెండరీ సింగర్ ఎస్.జానకి కన్నుమూశారు. కొన్ని రోజులుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె శనివారం తుదిశ్వాస విడిచారు. గాన కోకిల, నైటింగేల్ ఆఫ్ సౌతిండియా, ప్రముఖ గాయని ఖి. జానకి అసలు పేరు శిష్ఠా శ్రీరామమూర్తి జానకి. 1938 ఏప్రిల్ గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, పల్లపట్ల గ్రామంలో శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జన్మించారు. జానకి తండ్రి శ్రీరామమూర్తి ఉపాధ్యాయుడు, ఆయుర్వేద వైద్యుడు. ఉద్యోగ రీత్యా ఈయన కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవారు. చాలాకాలం పాటు ఆమె సిరిసిల్లలోనే పెరిగారు. ఆవిడ 60 ఏళ్ల సినీ ప్రస్థానంలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో దాదాపు 50 వేలకు పైగా పాటలు పాడారు. వీటిలో మలయాళం, కన్నడ భాషలలో పాడినవే ఎక్కువ. ఆమె ఉత్తమ గాయనిగా 4 సార్లు జాతీయ పురస్కారం పొందారు. వివిధ రాష్ట్రాల నుంచి 31 సార్లు అవార్డులు అందుకున్నారు. 12సార్లు నంది అవార్డులు అందుకున్నారు.

ఇళయరాజా సంగీత దర్శకత్వంలో పాడిన పాటలు, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో కలసి పాడిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. మైసూరు విశ్వవిద్యాలయం నుండి జానకమ్మ గౌరవ డాక్టరేట్ పొందారు. తమిళనాడు ప్రభుత్వం నుంచి కలైమామణి పురస్కారం పొందారు. దక్షిణ భారత కళాకారులకు సరియైన గుర్తింపు లభించడం లేదని 2013లో భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మ భూషణ్ పురస్కారాన్ని ఈ మహాగాయని తిరస్కరించారు.1957లో విధియిన్ విలయాట్టు అనే తమిళ సినిమాతో తన కెరీర్ ను ప్రారంభించిన జానకి సెప్టెంబరు 2016 న తాను పాడటం ఆపేస్తున్నట్లు ప్రకటించారు. 1938 ఏప్రిల్ 23న గుంటూరు జిల్లా రేపల్లె తాలుకా పల్లపట్ల గ్రామంలో శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జానకి జన్మించారు. జానకి తండ్రి శ్రీరామమూర్తి ఉపాధ్యాయుడు, ఆయుర్వేద వైద్యుడు. ఉద్యోగ రీత్యా ఆయన కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవారు. చిన్నతనం నుంచి జానకి సంగీతం పట్ల ఎంతో మక్కువ చూపేవారు. తన మూడవ ఏట నుంచే అనేక కార్యక్రమాల్లో పాల్గొనడం మొదలుపెట్టారు. ఉద్దండులైన సంగీత విద్వాంసుల దగ్గర శిష్యరికం చేశారు. బాల్యంలోనే సినీ సంగీతం పట్ల ఆకర్షితులయ్యారు. లతా మంగేష్కర్, పి.సుశీల, జిక్కి, పి.లీల పాడిన పాటలు తన కార్యక్రమాల్లో పాడుతూ ఉండేవారు. నాదస్వర విద్వాన్ పైడిస్వామి దగ్గర సంగీతం నేర్చుకున్న జానకి తన 19వ ఏట, తన మామయ్య సలహా మేరకు, చెన్నైలోని అఆ స్టూడియోలో పాడటం ప్రారంభిం చారు.తొలినాళ్లలో ఏవీయం స్టూడియో గాయనిగా ఉండి, 1957లో టి.చలపతిరావు సంగీత దర్శకత్వంలో రూపొందిన తమిళ చిత్రం విధియిన్ విలాయత్తులో తన గాత్రాన్ని అందించడంలో, జానకమ్మ సినీ ప్రస్థానం మొదలయ్యింది. ఎమ్మెల్యే చిత్రం ద్వారా తెలుగువాళ్లకు దగ్గరయ్యారు. ఈ చిత్రంలో పాటలు ఆమెకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయి. భానుమతి, లీల తర్వాత మూడో మహిళా సంగీత దర్శకురాలిగా పేరు తెచ్చుకున్నారు.పాటల్లో మిమిక్రి మిక్స్ చేసి సంగీతప్రపంచాన్ని మెప్పించారు. పదహారేళ్ళ వయసు చిత్రంలోని కట్టుకథలు చెప్పి నేను కవ్విస్తే పాటలో పండు ముసలావిడ గొంతు, గోవుల్లు తెల్లన గోపయ్య నల్లన పాటలో చిన్న పిల్లాడి గొంతు, పెద్ద వాళ్ళ స్వరంతో పాటు చిన్నారి పొన్నారి కిట్టయ్య పాటలో పిల్లాడి గొంతుతో పాటలు పాడారు. శ్రీవారి శోభనం చిత్రంలోని అలకపానుపు ఎక్కనేల చిలిపి గోరింక పాటలో హీరోయిన్, బామ్మ గొంతులతో పాట పాడడం ఆమె గాన వైవిధ్యానికి ఉదాహరణలు. మేఘమా దేహమా పాటలో ఆమె గొంతు పలికిన ఆర్ద్రత, ఆకాశం ఏనాటిదో అనురాగం ఆనాటిది అంటూ సాగే పాటలో ఆమె స్వరం పలికిన ప్రేమ తత్వం, వెన్నెల్లో గోదావరి అందం పాటలో ఆమె గొంతులో పలికించిన ఆవేదన, తొలిసారి మిమ్మల్ని చూసిందీ అంటూ సాగే పాటలో ఆమె స్వరంలో ప్రతిఫలించిన అల్లరి ఆమె భావ వైవిధ్యానికి తార్కాణాలు. అలనాటి జమున నుంచి నిన్నమొన్నటి హీరోయిన్ల వరకూ ఐదు తరాల హీరోయిన్లకి ఆలంబన అయింది.  వయసు మీదపడినా ఆ ప్రభావం గొంతుమీద పడనివ్వకపోవడం ఆమె గానశైలి. మధురమైన సంగీతం, తిరుగులేని స్వరసంపదతో జానకి కెరీర్ ఎదురులేకుండా సాగింది.హిందీ, సింహళం, బెంగాలి, ఒరియా, ఇంగ్లీషు, సంస్క ృతం, తుళు, సౌరాష్ట్ర, జపనీస్, జర్మన్ భాషలు తెలిసిన జానకి. ఘంటసాల, డాక్టర్ రాజ్కుమార్, వాణి జయరాం, కె.జె. జేసుదాస్, ఎల్.ఆర్. ఈశ్వరి, పి. జయ చంద్రన్, పి.లీలా, కె.ఎస్. చిత్ర, సుజాత, జెన్సీ, పి.బి. శ్రీనివాస్, ఇళయరాజా, ఎస్.బి. బాలసుబ్రహ్మణ్యం వంటి పలువురు ప్రముఖ గాయకులతో పనిచేసింది. వి.రామ్ప్రసాద్ను వివాహమాడిన జానకి చెన్నైలో స్థిరపడ్డారు. రామ్ప్రసాద్ 1990లలో మరణించారు. ఆవిడకు మురళీకృష్ణ అనే ఏకైక కుమారుడు ఉన్నారు. ఈయన భరతనాట్యంలో ప్రవీణుడు. తెలుగు, మలయాళ సినిమాల్లో నటించాడు. తెలుగులో వినాయకుడు, మల్లెపువ్వు అనే చిత్రాల్లో నటించారు. మురళీకృష్ణ, ఈ ఏడాది జనవరి 22న మరణించారు. కొద్ది రోజుల క్రితం అమెరికాలో తన మనవడు చనిపోవడంతో జానకమ్మ తీవ్ర మానసిక ఆవేదనకు లోనయ్యారు.